తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 142
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 11-12-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV జయభేరి

## జయభేరి అక్షర తూటా



మాజీ సీఎం ను పరామర్శించిన తాజా సీఎం...

వాదనలు ఎదురు వాదనలు ఎన్ని పెట్టుకున్న
మానవత్వం పరిమళించిన రోజు...

అయినా రాజకీయంలో మిత్రులు శత్రువులు
ఎవరు ఉండరు అనే కదా...

ఇంతకీ కెసిఆర్ ఫ్యామిలీని అవినీతిని అక్రమ భూకబ్జాలను
తాజా సీఎం బయటికి తీస్తాడా!? లేకపోతే వదిలేస్తాడా!?
అనే సందేహం వస్తుంది సార్!?

జాగ్రత్త అనుమానం వస్తే అగ్గితో
కాల్చుకుంటుంది తెలంగాణ...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



'జయభేరి'
కౌంటర్ విత్
కడారి కామెంట్స్
... 2 లో



2 లో

# సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

## 54 కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకాలు రద్దు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల సలహాదారుల నియామకాలు రద్దు చేయగా.. తాజాగా పలు కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని మొత్తం 54 కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకాలను రద్దు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు విడుదల అయ్యాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడగానే గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కార్పొరేషన్ ఛైర్మన్లు తమ పదవులకు రాజీనామాలు చేశారు.





## కమ్యూనిజమా నీ జాడ ఎక్కడ..!?

2 లో



2 లో

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

### ఆయన సలహాలు అవసరం - సీఎం రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్ :

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆదివారం మధ్యాహ్నం యశోదా ఆస్పత్రికి వెళ్లిన సీఎం రేవంత్... కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. కేటీఆర్, హరీశ్ రావుతో మాట్లాడారు. తిరిగి వెళ్లే సమయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలన్నారు.

## ఎమ్మెల్సీల రాజీనామాలు

### వరంగల్ లో మళ్లీ ఎన్నికలు



2 లో

## పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం

## రిజర్వేషన్లు మారేనా?

జయభేరి, హైదరాబాద్ :

వచ్చే ఏడాది జనవరి 31 తేదీతో రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగుస్తుంది. ఫిబ్రవరిలో ఎన్నికల జరగాల్సి ఉంది. అయితే రిజర్వేషన్లు ఖరారు, కొత్త పంచాయతీ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొంది. తెలంగాణలో మరో ఎన్నికలకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండడంతో స్థానిక సంస్థల




2 లో

## ఆర్టీసీ బస్సుల్లో మహిళల నుంచి ఛార్జీలు వసూలు

### స్పందించిన సజ్జనార్



2 లో



## రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలు

3 లో

jayabheridaily.com
ప్రభాత
జయభేరి

మొదటిపేజీ తరువాయి

## సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల సలహాదారుల నియామకాలు రద్దు చేయగా.. తాజాగా పలు కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని మొత్తం 54 కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకాలను రద్దు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు విడుదల అయ్యాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడగానే గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కార్పొరేషన్ ఛైర్మన్లు తమ పదవులకు రాజీనామాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుల నియామకాలను రద్దు చేశారు. ఈ మేరకు సలహాదారుల నియామకాలు రద్దు చేస్తూ సీఎస్ శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ ఐఏఎస్‌లు రాజీవ్ శర్మ, సోమేశ్ కుమార్, మాజీ ఐపీఎస్‌లు అనురాగ్ శర్మ, ఏకే ఖాన్, మాజీ ఐఈఎస్ జీఆర్ రెడ్డి, మాజీ ఐఎఫ్ఎస్ ఆర్. శోభ, మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం సలహాదారులుగా నియమించింది. తెలంగాణలో కొత్త ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సలహాదారుల నియామకాలను రద్దు చేస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గత ప్రభుత్వంలో పనిచేసిన సలహాదారులు రాజీనామాలు సమర్పించారు. అయితే కొందరు ఇంకా ఆ పదవుల్లోనే కొనసాగుతున్నారు. దీంతో ఆయా నియామకాలను రద్దు చేస్తూ శనివారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వాలు మారినప్పుడు నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు గౌరవంగా రాజీనామాలు చేసి వెళ్లిపోతారు. అయితే కొందరు మాత్రం ఆయా పదవుల్లో కొనసాగితే కొత్త ప్రభుత్వాలు వారిని తొలగిస్తాయి. గత ప్రభుత్వంలో కేసీఆర్ సహాలదారులుగా నియమించిన వారిలో ఏడుగురి నియామకాలు రద్దు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే కార్పొరేషన్ల ఛైర్మన్లు వారి పదవులకు రాజీనామాలు చేశారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆదివారం మధ్యాహ్నం యశోదా ఆస్పత్రికి వెళ్లిన సీఎం రేవంత్... కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీశారు. కేటీఆర్, హరీశ్ రావుతో మాట్లాడారు. తిరిగి వెళ్లే సమయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలన్నారు. ఆరోగ్యపరంగా వైద్యులు అన్ని జాగ్రతలు తీసుకుంటున్నారని... ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కేసీఆర్ త్వరగా ఆయన కోలుకొని... అసెంబ్లీలో ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఆకాంక్షించారు రేవంత్ రెడ్డి. మంచి ప్రభుత్వం అందించేందుకు కేసీఆర్ సూచనలు, సలహాలు కొత్త ప్రభుత్వానికి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. ఇక సీఎంతో పాటు పలువురు మంత్రులు కూడా ఆస్పత్రికి వచ్చారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇటీవల తన ఫామ్ హౌస్ లో కాలు జారిపడ్డారు. ఈ ఘటనలో ఆయనకు గాయమైంది. దీంతో ఆయనను సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కేసీఆర్ కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఆయన యశోద ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. గాయం నుంచి క్రమంగా కోలుకుంటున్న కేసీఆర్... శస్త్రచికిత్స తర్వాత తొలిసారి వైద్యులు శనివారం నడిపించారు. వైద్యుల సూచనలతో వాకర్ సాయంతో కేసీఆర్ మెల్లగా అడుగులు వేశారు. కేసీఆర్ వాకర్ సాయంతో నడుస్తున్న వీడియోను వీడియో సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేసింది. తుండి ఎముక మార్పిడి శస్త్రచికిత్స అనంతరం కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. ఆయన త్వరగా కోలుకుంటారని చెప్పారు. కేసీఆర్ మానసికంగా దృఢంగా ఉన్నారని, మరో రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. మరోవైపు శనివారం సాయంత్రం యశోద ఆసుపత్రి వైద్యులు కేసీఆర్ హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. కేసీఆర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. ఆయనను వైద్య బృందం పర్యవేక్షిస్తోందన్నారు. బెడ్ మీద నుంచి లేచి నడవగలుగుతున్నారని, ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ డాక్టర్ల పర్యవేక్షణలో కేసీఆర్ నడుస్తున్నారని హెల్త్ బులిటెన్ లో తెలిపారు. కేసీఆర్ ఆరోగ్య పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నామని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

## ఎమ్మెల్సీల రాజీనామాలు

వరంగల్ జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. దీంతో ఆ రెండు స్థానాల్లో ఆరు నెలల్లోగా ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అయిన కడియం శ్రీహరి తమ పదవికి రాజీనామా చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకోవాల్సిన ఆయన శనివారం ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసేశారు. దీంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం కాస్త ఖాళీ అయ్యింది. 2021 మార్చి 14న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగగా... ఆ సమయంలో మొత్తంగా 76 మంది వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ పడగా.. ఇండిపెండెంట్ గా బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న టఫ్ ఫైట్ ఇచ్చారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న మధ్య హోరాహోరీ పోరు నడవగా... చివరకు పల్లా విజేతగా నిలిచారు. ఆయన ఆ పదవిలో ఆరేళ్ల పాటు కొనసాగాల్సి ఉంది. కానీ తాజా ఎన్నికల్లో జనగామ నుంచి పోటీ చేసి గెలవడంతో ఆయన రాజీనామా అనివార్యమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కడియం శ్రీహరి విజయం సాధించారు. 2015 లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ గా ఎన్నికై మంత్రిగా పని చేసిన ఆయన 2021 జూన్ వరకు ఎమ్మెల్సీ పదవిలో కొనసాగారు. ఆ తరువాత అప్పటి సీఎం కేసీఆర్ మళ్లీ కడియం శ్రీహరి ఎమ్మెల్యే కోటాలోనే మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. ఈ మేరకు 2021 నవంబర్ లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 2027 నవంబర్ వరకు కొనసాగాల్సి ఉంది. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ఎమ్మెల్యేగా ఎన్నికైన కడియం శ్రీహరి శనివారం ఎమ్మెల్సీ బాధ్యతలకు రాజీనామా చేశారు. ఈ మేరకు వారి రాజీనామాలను శాసనమండలి ఛైర్మన్ కూడా ఆమోదించారు. దీంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి కూడా ఖాళీ అయ్యింది. ఓ వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఇద్దరూ రాజీనామా చేయడంతో ఆ రెండు స్థానాలకు ఆరు నెలల్లోపు ఎలక్షన్ జరపాల్సి ఉంది. దీంతో త్వొందర్లోనే మళ్లీ ఎన్నికల నగారా మోగనుంది. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగా.. ఇప్పుడు హస్తం పార్టీ నుంచి ఎమ్మెల్సీ పదవులకు ఆశావహులు పోటీ పడుతున్నారు.

## పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం

ఎన్నికల నగారా త్వరలోనే మోగనుంది. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గం పదవీకాలం 2024 జనవరి 31వ తేదీతో ముగుస్తుంది. దీని ప్రకారం 2024 ఫిబ్రవరి నుంచి నూతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావాల్సి ఉంది. 2018లో పాలకవర్గం స్థానిక సంస్థల రిజర్వేషన్లు మొదటి 5 సంవత్సరాలకు ఒక కాల పరిమితి, మరో 5 సంవత్సరాలకు మరో విధంగా కాకుండా ఈ రెండు పర్యాయాలు కూడా సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికి ఒకే రిజర్వేషన్లు కొనసాగుతుందని నాటి టీఆర్ఎస్ సర్కారు చట్టం చేసింది. కాగా ఈ చట్టాన్ని రూపొందించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గత ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాల పరిమితితో పాటు రెండు పర్యాయాల రిజర్వేషన్లు మారుస్తుందా? లేదా అనేది ఇప్పుడు రాజకీయ చర్చకు దారి తీసింది. ఈ అంశం గ్రామ స్థాయిలో నాయకుల మధ్య సమాలోచనలకు కారణమైంది. మరీ ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లేక వార్డు సభ్యుల పదవుల కోసం సిద్ధమవుతున్న ఆశావహులు ఎంతో ఉత్కంఠను ఎదుర్కొంటూ రిజర్వేషన్లపై ఆశతో ఎదురు చూస్తున్నారు. తాజాగా జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు మారుతుందా? లేదా అని రాజకీయ నాయకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్లు ఆశావహులు అవకాశం కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

గవర్నర్ వద్ద రాష్ట్రంలోని 224 నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు ఫైల్ పెండింగ్ లో ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ సమయం వరకు నూతన 224 గ్రామ పంచాయతీల ఏర్పాటు పెండింగ్ ఫైల్ పై సంతకం పెడితే మొత్తం 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ గవర్నర్ సంతకం పెట్టని పక్షంలో 224 నూతన పంచాయతీలను వదిలేసి పాత గ్రామ పంచాయతీలు అయిన 12,769 గ్రామ పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. అయితే 2024 ఎన్నికల సంవత్సరంగా మారబోతోంది. జనవరి మొదలుకుని వరుసగా ఎన్నికలు జరగబోతున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మండల పరిషత్తు ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికలను నిర్వహించనున్నారు. అలాగే ఖాళీ అయిన శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి.

# కమ్యూనిజమా నీ జాడ ఎక్కడ..!?



తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిజం బతికి బట్ట కట్టింది. రాష్ట్రం సాధించుకున్న తర్వాత కమ్యూనిజం, ఆ భావజాలానికి అవిటితనం వచ్చిందా!? అధికారం దక్కిందా!? అత్యాశకు లోనయిందా!? అనే విషయాలపై జయభేరి అందిస్తున్న అక్షర యజ్ఞం కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ కథనం....

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రం వచ్చింది.! కమ్యూనిజం భావజాలానికి బీటలు బారింది.! ఉమ్మడి పది జిల్లాలు కనుమరుగయ్యాయి! కమ్యూనిజ భావజాలానికి పలుగుడు పట్టింది. నిజం ఇది ముమ్మాటికి అక్షర సత్యం. రాష్ట్రం సాధించుకున్న తరువాత ఉమ్మడి 10 జిల్లాలు 33 జిల్లాలు అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిజం ఆటలో అరటిపండుగా మారిపోయింది. ఎవరు నమ్మిన నమ్మకపోయిన ఇది నిజం. పల్లెల్లో గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిజాన్ని కాపాడుతున్నది కార్యకర్తలే దీనికి సమాధానం చెప్పాలి.!?

**పోరాటమే ఊపిరిగా బతుకుతున్న కమ్యూనిస్టులు కనుమరుగైపోతున్న, ఇంకో వైపు కమ్యూనిజం ప్రతి చోట బ్రతికే ఉంటుంది. ఎందుకంటే దశాబ్దాల తరబడి శతాబ్దాల వెంబడి, పోరాటాన్ని ఊపిరిగా మలుచుకొని, తెలంగాణ నేలపై ఎర్రని పొద్దుపొడుపుపై రక్తపు మరకలని జెండాగా మార్చుకొని ఊపిరి పోసుకున్న కమ్యూనిజం అది. మరి అలాంటి కమ్యూనిజాన్ని బొంద పెట్టి, కనుమరుగు చేసింది ఎవరు!? ముమ్మాటికి అది నేనే అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి నేటి సూర్యాపేట ఎమ్మెల్యేగా చలామణి అవుతూ వస్తున్నారు. ఆయన మాటల్లోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిజాన్ని లేకుండా చేసిన ఘనత జిల్లా మంత్రిగా నేను చేశాను. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని అన్ని సీట్లలో గెలిపించుకున్నాను అని చెప్పిన మాట ఈ చరిత్ర మరిచిపోదు.**

పూచే పువ్వునిజం, కాచే కాయనిజం, అన్న కమ్యూనిజం కాలక్రమంలో రాజకీయాల సుడిగుండంలో పావుగా మారిపోతుంది. కమ్యూనిజాన్ని మోస్తున్న నేతలు తెలంగాణ రాష్ట్రంలో మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల్లో ఎంతగా దిగజారి అధికార పార్టీతో పొత్తు పెట్టుకుని గెలిచి ఎన్ని కోట్లు దండుకున్నారో నేతలు కమ్యూనిస్టు కార్యకర్తలకు సమాధానం చెప్పరా!?

ఎర్రని జెండాను మోసే వంతు ఎప్పటికీ కార్యకర్తలదేనా!? లీడర్లుగా చలామణి అవుతూ దేశ్ కి నేతగా మారుతూ సాధించినదేమిటి!? సాధిస్తుంది ఏమిటి!? కనకన మండే గుండెలు సరసల మరుగుతున్న నెత్తురు ఉరకలు వేస్తుంటే కమ్యూనిస్టు కార్యకర్తలు జెండాను గుండెగా మలుచుకొని గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్టులం అని తిరుగుతూ పిచ్చివాళ్లుగా మారిపోతున్నారు. కమ్యూనిస్టు భావజాలాన్ని మోసుకొస్తున్న ఇరు నేతలు అధికారం ఏ పార్టీ ఉంటే ఆ పార్టీని అంట గట్టుకుంటూ అంటూ మొక్కలుగా తయారవుతున్నారు, కలుషితమైపోతున్నారు.

**కమ్యూనిస్టులు కాగడాలుగా తమను తాము కాల్చుకుంటూ కరిగిపోతూ కమ్యూనిజాన్ని బతికిస్తున్నారు. నేతలు తలరాతలు మారుస్తారేమో అని ఎదురుచూస్తున్న నిజమైన కమ్యూనిస్టు అడిగే ప్రశ్న ఒక్కటే! పోరాటాన్ని ఊపిరిగా మలుసుకొని అన్యాయాన్ని అక్రమాలను దౌర్జన్యాన్ని దోపిడిని నిలదీసే వంతు ఎప్పటికీ మాదే అంటూ కమ్యూనిజాన్ని తమ భుజస్కందాలపై మోసుకొస్తున్న ప్రతి కార్యకర్తకు లాల్ సలాం చెప్పాల్సిందే.. పొడిచే పొద్దుపై ప్రమాణం చేసి పట్టుకున్న తుపాకిని అడవిలో వదిలి ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో పోటీ చేయాల్సిన పార్టీలు ఆయా రంగు జెండాల పార్టీలకు ఎందుకు బానిసలు అవుతున్నారు!? ఎందుకు వత్తాసు పలుకుతున్నారు !? ఎవరికి అర్థం కాని ప్రశ్న!? 75 ఏళ్ల స్వతంత్ర భారత అవనిలో ప్రపంచ దేశాల్లో కమ్యూనిజం ముక్కలు ముక్కలైపోయి పలచనైపోతున్న తరుణంలో మన రాష్ట్రంలో కమ్యూనిజం కొత్త పుంతలు తొక్కుతోంది... అధికారం కోసం ఆరాటపడుతోంది. నిజాన్ని మరిచి అబద్ధం లో సంతోషాన్ని వెతుకుతోంది.. ఇప్పటికే జాతీయ హోదా కోల్పోయిన కమ్యూనిజ భావజాలం నేర్చుకున్నదేమిటి !? ప్రజలకు నేర్పింది ఏమిటి!?**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిజం కంచుకోటగా మారేది. ఆనాటి జ్ఞాపకాలు తలుచుకుంటేనే ఒళ్ళు గగుర్పాటు చెందుతుంది. నేటి పరిస్థితి గులాబీమయం అయిపోయి తన రంగుని మరిచిపోయేంతగా కలుషితమైపోతుంది. కమ్యూనిజం అంటే ప్రశ్నించే తత్వం! మంచిని పంచటం! మానవత్వాన్ని చూపించడం.. సంఘటితంగా కలిసి పోరాటాన్ని ఎలా చేయాలో నేర్పటం! ఇవన్నీ ఎక్కడ పోయాయి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఆయా సంఘాలను ఆయా ధర్నాలను మూసివేసిన ఘనత మాజీ సీఎం చంద్రశేఖర రావు కి దక్కుతుంది కదా. ఆయనకు వత్తాసు పలికిన మంత్రులు ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పని చేస్తున్న ఎమ్మెల్యేలు మంత్రి ఈ దాష్టికానికి పరాకాష్ట కాదా..!? నిజం తెలుసుకున్న కమ్యూనిజం కార్యకర్తలు గుర్తులు మారుతున్న జ్ఞాపకాలు అంబుధిలో దాచుకొని అడుగులు ముందుకు వేద్దామంటే ఆ పార్టీని మోసుకొస్తున్న జాతీయ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు అధికార పార్టీకి అమ్ముడుపోయి రాత్రికి రాత్రే నిర్ణయాలు మార్చుకుంటున్న, కార్యకర్తలు నమ్మిన గొర్రెల వారి వెంట నడుస్తారు అని అనుకునే బట్టే కదా.. ఇకనైనా ఆలోచన మార్చుకోండి.

**ఇప్పుడైనా సరికొత్తగా అడుగులు వేయండి.. పోరాటం చేయాల్సిందే ప్రతినిత్యం బ్రతకాలంటే పోరాటం తప్పదు.. మానవ అనాగరిక సమాజంలో ఇక్కడ మానవ నీతి కాదు నడుస్తున్నది అడవి నీతి... అందుకే రంగు జెండాల పార్టీకి గుడ్ బై చెప్పి ఒకటే ఎజెండాగా ప్రజా సంక్షేమమే ఏజెండాగా ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కళ్ళు తెరిచి ఉక్కు సంకల్పంతో ముందడుగు వేయండి... వాడు పోతే వీడు వీడు పోతే ఇంకొకడు కానీ స్వాతంత్రపు ఉద్యమం నాటినుండి నేటి వరకు ఒకే ఏజెండాతో ముందుకు నడుస్తూ వస్తున్నది కమ్యూనిజం.... ఆ జ్ఞాపకాలను ఎలా మరచిపోదాం!? ఆ నిగ్రహానికి ఆగ్రహం క్రోడీకరించి కార్యకర్తగా ప్రతి నాయకుడు మారిపోవాలి. నాయకులు ఏసీ గదుల్లో కార్యకర్తలు మండుటెండల్లోనా!? ఇంకా అక్షర జ్ఞానం లేని కార్యకర్తలు ఉన్నారా!? ఉంటే ఒక్కసారి కమ్యూనిజం యొక్క ఘన చరిత్రను చదివి తెలుసుకోండి... కనుమరుగైపోతున్న కమ్యూనిజం బతికించాల్సింది కార్యకర్తలే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిక్షణం ప్రజా సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత కమ్యూనిజానిదే... ఉల్లిగడ్డ పెరిగిన టమాట ధర పెరిగిన మొట్టమొదలు పోరాడేది కమ్యూనిస్టులే... ఈనాడు ఆజాడలు ఎక్కడ!? కనిపించడం లేదా!?**



...కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

ఎందుకంటే కరెన్సీ కట్టల మధ్య బందీలైపోయారా నేతలు!? ఇకనైనా మారుదాం. సరైన దిశగా అడుగులు వేద్దాం కమ్యూనిజం కనుమరుగు కాలేదు బతికే ఉంది అని రాబోయే తరానికి రాజకీయ నాయకులుగా ఎదుగుదాం...

# అదనపు కట్నం కోసం వేధింపులు

## వివాహిత అనుమానాస్పద మృతి-భర్త, అత్తమామలు పరారీ



జయభేరి, సిద్దిపేట :

వరకట్న వేధింపులతో సిద్దిపేట జిల్లాలో వివాహిత అనుమానాస్పద రీతిలో మృతి చెందింది. భర్తే తమ కుమార్తెను హత్య చేశాడని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది. అదనపు కట్నం కోసం భర్తే ఆమెను హత్య చేశాడని బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం మిరుదొడ్డి గ్రామంలో శనివారం జరిగింది. మిరుదొడ్డి గ్రామానికి చెందిన బీరయ్య, బీరవ్వల కుమారుడు కమలాకర్ కు వర్గల్ మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య, లక్ష్మిల కుమార్తె పద్మకు రెండున్నరేళ్ల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో వారికి ఒప్పుకున్నా కట్నం, బంగారం ఇచ్చారు. అదనపు కట్నం కోసం కొంతకాలంగా కమలాకర్ పద్మను వేధిస్తున్నాడు. దీంతో పద్మ నాలుగు నెలల క్రితం తల్లిగారింటికి వెళ్లింది. అప్పుడు తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించి, నచ్చజెప్పి కాపురానికి పంపించారు. దీంతో కమలాకర్ తన ప్రవర్తన మార్చుకుంటానని చెప్పాడు. కానీ అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు. అతడు పద్మను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. మళ్లీ శుక్రవారం అదనపు కట్నం తీసుకురావాలని భార్య పద్మను కమలాకర్ వేధించడంతో వారి మధ్య గొడవలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.

### పరారీలో భర్త, అత్తమామలు

ఈ క్రమంలో శనివారం పద్మ ఇంట్లోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. దీంతో పద్మ భర్తతో పాటు అత్తమామలు ఇంటినుంచి పరారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న పద్మ తల్లిదండ్రులు, బంధువులు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. తమ బిడ్డను అల్లుడే చంపేసి పారిపోయాడని పద్మ తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. అదనపు కట్నం కోసమే హత్య చేసిన కమలాకర్ ను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి బంధువులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో ఆమె మృతికి కారణమైన కమలాకర్ ను అత్తమామలను కఠినంగా శిక్షిస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలు ఎంతో ఉపయోగం

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ ప్రభుత్వ హాస్పటల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం ద్వారా అభినందనీయం అని అలాగే మహాలక్ష్మి ద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఎంతో ఉపయోగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో DMHO మనోహర్, డిప్యూటీ DMHM నారాయణ రావు, కార్పొరేట్లలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజు, బండారు శ్రీవాణి, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.







# లోపాలను సమీక్షించుకుంటాం.. ప్రజలకు దగ్గరవుతాం

- ఓడిన, గెలిచిన ప్రజల పక్షాన ఉంటాం
- కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు
- ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత
- సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి




**జయభేరి, సూర్యాపేట :**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వైపు నుండి జరిగిన లోపల సమీక్షించుకొని, జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ,అందులో భాగంగానే పార్టీ క్యాడర్ కూడా ఎక్కువ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి, అక్కడక్కడ బిఆర్ఎస్ పార్టీకిఓటు వేశారని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటీగా ఓటర్లు చూశారు తప్ప మూడవ పార్టీకి అవకాశం ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోటిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు సక్రమంగా అమలు చేయకపోవడం, నిరంకుశంగా వ్యవహరించడం, కుటుంబ పాలన, అవినీతి, నిధుల దుర్వినియోగం, స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత కారణంగా బిఆర్ఎస్ ఓటమిపాలైందన్నారు. సిపిఎం పార్టీ,ప్రజా సంఘాల నుండి రావలసిన ఓట్లను ఎన్నికలు నిలబెట్టాలేకపోయామన్నారు. ఇది బలహీనతగా గుర్తించవలసిన అవసరం ఉందన్నారు. దీనిపై పార్టీ ఆత్మ పరిశీలన చేసుకొని ముందుకు సాగవలసి ఉందన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన వారు విచ్చలవిడిగా డబ్బు, మద్యం, మటన్, చికెన్ పంచిపెట్టారన్నారు. అనేక రకాలుగా ప్రలోభాలకు గురిచేసి ఓట్లను ఆకర్షించే విధంగా చేశారనిఅన్నారు. అక్కడక్కడ వివిధ గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ నిర్ణయానికి భిన్నంగా ఇతర అభ్యర్థులకు ప్రచారం చేశారని, వారికి ఓట్లు వేయించారని వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు. పార్టీకి ద్రోహం చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పార్టీ క్యాడర్ మరింత ప్రజలకు దగ్గరకు కావాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పార్టీ నిర్మాణాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలియజేస్తున్నామని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి మంచి పనికి సిపిఎం పార్టీ మద్దతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఓడిన, గెలిసిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో ముందు వరుసలో ఉంటామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రభుత్వ పథకాల్లో అవకాశం కల్పించి ఆదుకోవాలి
- మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా గృహ కార్మికుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ కాసా అనసూర్య

**జయభేరి, సూర్యాపేట :**

నివాస గృహాల్లో పనిచేసే గృహ కార్మికుల సమస్యలను నూతన ప్రభుత్వం పరిష్కరించాలని కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ పేట జిల్లా కోఆర్డినేటర్ కాసా అనసూర్య కోరారు మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెంబర్ టు పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గృహ కార్మికుల యూనియన్ లో ఇప్పటివరకు ఎనిమిది వందల మంది సభ్యులుగా ఉన్నారని వారికి ప్రభుత్వ పథకాల్లో ఎలాంటి అవకాశం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గృహాల్లో పనిచేస్తున్న గృహ కార్మికులను ప్రభుత్వం గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ కల్పించి చట్టపరమైన రక్షణతో వారికి భరోసాను ఇవ్వాలని కోరారు. ఎనిమిది గంటల పనికి 12 వేల రూపాయల వేతనం ఇవ్వాలని వారంలో ఒకరోజు సెలవు కేటాయించాలని యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గృహ కార్మికుల అధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, పద్మ, రేణుక, శారద, నాగమ్మ, వరలక్ష్మి, నిర్మల, ఇతర గృహ కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు సేవలు

**జయభేరి, సూర్యాపేట :**

కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రకటన జరిగినందున డిసెంబర్ 9 (ఈరోజు) చాలా చారిత్రాత్మకమైన రోజు. యూపీఏ ప్రభుత్వం ఈ రోజునే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది.



తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నీళ్లు నిధులు నియామకాలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని ప్రజలు సంతృప్తిగా జీవించడానికి దశాబ్ద కాలం ఎదురు చూడాల్సి వచ్చింది. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి ప్రభుత్వ ఏర్పాటును కానుకగా ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అంకితం. కాంగ్రెస్ సిద్ధాంతాలు, ప్రజల ఆశయాలు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూ.చ తప్పకుండా ఈ ప్రభుత్వం అమలు చేస్తుంది. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ ప్రజల కోసమే పనిచేస్తుంది. ప్రజల సంపదను ప్రజలకు పంచడానికి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగింది.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం.

రాష్ట్ర మహిళలందరికీ ఈ సందర్భంగా నా ప్రత్యేక అభినందనలు.





# కేసీఆర్ ఆరోగ్యం బాగు పడాలని ప్రార్ధనలు

**జయభేరి, డిసెంబర్ 10 :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాక్షింస్తూ ఆయన అభిమానులు, నాయకులు పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ లోని సయ్యద్ జలాలుద్దీన్ ముల్తానీ బాబా దర్గాలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, బీఆర్ ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గా రాష్టాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చి దిద్దారని గుర్తు చేశారు. ఎన్నికల్లో పరాజయం పొందినప్పటికి నైతిక విజయం బీఆర్ ఎస్ దే అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని ఈ ప్రార్ధనలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అజ్మత్, సోహైల్. ముస్లీమ్ సోదరులు పాల్గొన్నారు.



**నా మార్గదర్శి, నా ఆదర్శవాది, మంచి మనసున్న మహనీయురాలు, గిరిజన జాతిలో పుట్టిన మాణిక్యం, ఒక సాధారణ మహిళ అయి ఉండి.. ఈ స్థాయిలో ప్రజల ఆదరణ పొందడం, మహిళలందరికీ స్ఫూర్తి ప్రదాత అయిన ములుగు ఎమ్మెల్యే సీతక్క పంచాయతీరాజ్ మంత్రి అయిన సందర్భంగా ఈరోజు అక్కకు ఒక చిరు సత్కారం.**

**జయభేరి, మేడిపల్లి**



# సరిహద్దులో సంబురం

## ఖమ్మం జిల్లా మంత్రులకు ఘన స్వాగతం

**జయభేరి, ఖమ్మం :**

ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు ఘన స్వాగతం పలికింది. ముగ్గురు కూడా కీలక నేతలు కావటంతో... వారి అనుచరగణం భారీగా తరలివచ్చింది.

తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసి తొలి విడత అసెంబ్లీ సమావేశాలను సైతం పూర్తి చేసుకుని జిల్లాలో అడుగు పెట్టిన ముగ్గురు మంత్రులకు కార్యకర్తలు జిల్లా సరిహద్దుల్లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు, సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి గా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ శ్వీకారం చేసిన విషయం విదితమే. కాగా ఇందులో తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల రాజకీయ నేపథ్యం కలిగి ముగ్గురు ముఖ్యమంత్రుల దగ్గర పని చేసిన అనుభవం కలిగిన నేత. అలాగే భట్టి విక్రమార్క మాత్రం ఇప్పటి వరకు మంత్రిగా పని చేసిన అనుభవం లేనప్పటికీ డిప్యూటీ స్పీకర్ గా, ఛీఫ్ విప్ గా పని చేశారు. ఇక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాత్రం పదేళ్ల రాజకీయ జీవితంలోనే ఒకసారి ఎంపీగా ఎన్నికై, ఆ తర్వాత మాజీ సీఎం కేసీఆర్ కు సైతం సవాల్ చేసి తాజాగా రాష్ట్ర మంత్రిగా కొలువయ్యారు.

మునుపెన్నడూ లేని విధంగా జిల్లాకు మూడు మంత్రి పదవులను మోసుకొస్తున్న ముగ్గురు మొనగాళ్లకు ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా సరిహద్దుల్లోని నాయకన్ గూడెం వద్దకు భారీగా తరలి వెళ్లిన కార్యకర్తలు ముగ్గురు నేతలకు సాదర స్వాగతం పలికారు. నేతలపైన పూల వర్షం కురిపిస్తూ భారీ గజ మాలని ధరింపజేశారు. అనంతరం పెద్ద ఎత్తున కార్ల ప్రదర్శనతో జిల్లాలోకి ఆహ్వానం పలికారు. ఆ తర్వాత జిల్లాలోకి ప్రవేశించిన ముగ్గురు మంత్రులు జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని కాసేపు నాయకులతో ముచ్చటించిన తర్వాత ఖమ్మం బస్టాండ్ కి చేరుకుని మహాలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేసిన ఉచిత బస్ సౌకర్యాన్ని పరిశీలించారు. అనంతరం వారు కొత్తగూడెం బయలుదేరి వెళ్లారు.





# ఎత్తికెళ్లిపోవాలనిపిస్తుంది..

నాగార్జున నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ చిత్రం 'నా సామిరంగ'. విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీనివాస్ చిట్టూరి నిర్మాత. ఆషికా రంగనాథ్ కథానాయిక. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ సినిమాకు చెందిన పాటను ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. ఎం.ఎం.కీరవాణి స్వరపరచగా, చంద్రబోస్ రాసిన 'ఎత్తికెళ్లిపోవాలనిపిస్తుంది..' అంటూ సాగే ఈ గీతం యువతరం ప్రేక్షకులను గిలిగింతలు పెట్టేలా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ పాటతో 'నా సామిరంగ' సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ ఘనంగా ప్రారంభమయ్యాయని, ఆస్కార్ విజేతలైన కీరవాణి, చంద్రబోస్‌ల సంగీత సాహిత్యాలు ఈ సినిమాకు ప్రధానబలంగా నిలువనున్నాయని, ముఖ్యంగా ఈ పాటను రామ్ మిరియాల అద్భుతంగా ఆలపించాడని, నాగ్, కీరవాణి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన ఆల్బమ్‌స్‌కి ఏమాత్రం తగ్గని స్థాయిలో ఈ ఆల్బమ్ కూడా ఉండనుందని నిర్మాత చెప్పారు. ప్రమోషన్స్‌లో రగ్‌గ్‌డ్‌గా కనిపిస్తున్న నాగార్జున, ఈ పాటలో చాలా హ్యాండ్సమ్‌గా అలరిస్తారని, ఇక ఆషికా ట్రెడిషనల్ లుక్‌తో ఆకట్టుకుంటుందని, ఈ పాట ఆడియన్స్‌కి విజువల్ ఫీస్టేనని దర్శకుడు చెప్పారు. ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ: పవన్‌కుమార్. నిర్మాణం: శ్రీనివాస్ సిల్వర్‌స్క్రీన్.

# నాకు క్వాంటిటీ కంటే క్వాలిటీ ముఖ్యం

హీరోయిన్ నేహాశెట్టి.. తన పేరుతో కంటే 'డీజే టిల్లు రాధిక'గానే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది. ఆ సినిమా ఆమెపై చూపించిన ఇంపాక్ట్ అలావుంది మరి. ప్రస్తుతం అంతా నేహాని 'రాధిక..' అనే పిలుస్తున్నారు. యువతరంలో ఈ అమ్మడి క్రేజ్ మామూలుగా లేదు. అంత క్రేజ్ ఉన్నప్పటికీ సినిమాలు మాత్రం అరకొరగానే చేస్తున్నది నేహాశెట్టి. దీనిపై ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చిందామె. 'నాకు క్వాంటిటీ కంటే క్వాలిటీ ముఖ్యం. నిజానికి చాలా ఆఫర్లు వస్తున్నాయి. నేనే అంగీకరించడంలేదు. కథ, పాత్ర బాగుండకపోతే చేయను' అని నిర్మొహమాటంగా చెప్పింది నేహా. ఇంకా చెబుతూ ' నాకు యాక్టింగ్ అంటే పిచ్చి. మంచి నటిగా గుర్తింపు తెచ్చుకోవాలి. గుర్తుండిపోయే పాత్రలు చేయాలి. ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవాలి. కేవలం డబ్బుకోసమే నేను హీరోయిన్‌ని కాలేదు. నాకంటూ కొన్ని లక్ష్యాలు, నియమాలు ఉన్నాయి. ఏదిపడితే అది చేసేసి కెరీర్‌ని పాడుచేసుకోవడం నాకిష్టంలేదు. కెరీర్‌కి లాంగ్విటీ ఉండాలంటే, చేసే పాత్రలు మంచివి అయ్యుండాలి. అయినా నేనేం ఖాళీగా లేను. న్యూయార్క్ ఫిలిం అకాడమీలో 4 నెలలపాటు యాక్టింగ్ కోర్స్ చేసి వచ్చాను. నటిగా నాకు నేను మెరుగుపరచుకునే పనిలో ఉన్నాను. మార్చి 8న మా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' విడుదల కానుంది. అందులో నా పాత్ర పేరు బుజ్జి. తప్పకుండా అందర్నీ ఆకట్టుకునే పాత్ర అవుతుంది.' అంటూ చెప్పుకొచ్చింది నేహాశెట్టి.





# తృప్తి ఓ యాడ్ షూట్‌లో ఉండగా కాల్..

కొన్ని రోజులుగా నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తున్న పేరేంటంటే ఠక్కునే చెప్పే పేరు తృప్తి డిమ్రి. ఈ ఉత్తరాఖండ్ బ్యూటీ రీసెంట్‌గా రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్‌లో నటించిన యానిమల్ చిత్రంలో జోయా పాత్రలో హాట్ హాట్‌గా అందాలు ఆరబోస్తూ.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.. యానిమల్ సక్సెస్‌తో తృప్తి డిమ్రి ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయిందంటే ఈ భామకున్న క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఒక్క భారీ ప్రాజెక్టుతో ఓవర్‌నైట్ సూపర్ క్రేజ్ సంపాదించుకున్న తృప్తి డిమ్రికి అసలు యానిమల్‌లో అవకాశమెలా వచ్చిందో చెప్పింది. జోయా పాత్ర కోసం సందీప్ రెడ్డి వంగానిర్వహించిన ఆడిషన్స్‌లో సారా అలీఖాన్‌ను ఎంపిక చేయగా.. రోల్‌ను తిరస్కరించినట్టు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత Qala ప్రాజెక్ట్‌లో తృప్తి డిమ్రిని చూసిన సందీప్ రెడ్డి వంగా.. తృప్తి ఓ యాడ్ షూట్‌లో ఉండగా కాల్ చేశాడట. అదే రోజు సందీప్ రెడ్డి వంగా తనను పిలిపించుకొని యానిమల్‌లో కీలక పాత్ర కోసం సెలెక్ట్ చేశారని చెప్పింది తృప్తి డిమ్రి. అయితే ఆ తర్వాత ఓ ఏడాది వరకు ఆయన నుంచి కాల్ రాకపోవడంతో బాధపడ్డానని.. ఫైనల్‌గా మరోసారి టచ్‌లోకి వచ్చి.. సినిమాలో తనది నెగెటివ్ రోల్ అని.. పాజిటివ్ మ్యానర్‌లో కనిపించాల్సి ఉంటుందని చెప్పారు. అలా సినిమాలో ఛాన్స్ వచ్చిందని చెప్పుకొచ్చింది. యానిమల్‌కు ముందు తృప్తి డిమ్రి ఫాలోవర్ల సంఖ్య 60K కాగా.. యానిమల్ రిలీజయ్యాక కేవలం మూడు రోజుల్లోనే రెట్టింపు 1.2 మిలియన్‌కు చేరుకున్నట్టు ఇప్పటికే ఓ అప్‌డేట్ వచ్చిన విషయం తెలిసిందే. తృప్తి డిమ్రి మత్తెక్కించే కండ్లతో.. మెస్మరైజింగ్ స్కిన్ టోన్‌తో ధగధగ మెరిసిపోతున్న విజువల్స్, ఫొటోలు ఇప్పటికే నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారుతున్నాయి. ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో ఒకటి చిత్రీకరణ దశలో ఉండగా... మరొకటి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.



# అభిమానికి సర్‌ప్రైజ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకు దేశవ్యాప్తంగా అభిమాగణం ఉంది. 'పుష్ప' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చుకున్న ఈ అమ్మడు.. తాజా చిత్రం 'యానిమల్'తో యువతరానికి మరింతగా చేరువైంది. సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అమ్మడు తాజాగా తన వీరాభిమాని ప్రమోద్ భాస్కర్‌తో వీడియో కాల్ ద్వారా ముచ్చటించింది. అందుకు బిగ్‌బి అమితాబ్ బచ్చన్ హోస్ట్ చేస్తున్న 'కౌన్ బనేగా కరోడ్‌పతి' రియాల్టీ షో వేదికైంది. రష్మిక మందన్నను సోషల్‌మీడియాలో ఫాలో అవుతున్నాడు ప్రమోద్. ఆమె సినిమాలపై విశ్లేషణలు కూడా చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో రష్మిక మందన్నతో మాట్లాడాలనుందనే తన కోరికను అమితాబ్ ముందుంచాడు ప్రమోద్. దీంతో అమితాబ్.. రష్మికకు ఫోన్ చేసి ప్రమోద్‌తో మాట్లాడించాడు. తన అభిమాన నాయిక వీడియో కాల్‌లో మాట్లాడటంతో ఒక్కసారిగా సర్‌ప్రైజ్ అయ్యాడు ప్రమోద్. 'మిమ్మల్ని ఎంతగానో అభిమానిస్తున్నా. ఓసారి వ్యక్తిగతంగా కలిసి మాట్లాడాలనుంది' అని ప్రమోద్ అడగ్గా.. అందుకు సరేనని బదులిచ్చింది రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'యానిమల్' సినిమాలో రష్మిక అభినయం చాలా బాగుందని అమితాబ్ బచ్చన్ సైతం ప్రశంసలు కురిపించారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com